


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 341 ఆదివారం 8-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# మభ్యపెట్టి.. అధికారంలోకి...

**- ప్రజలకు మోసపూరిత హామీలివ్వడమే కాంగ్రెస్ నైజం - తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌లో.. ఇలానే గెలిచింది**

**- రేవంత్ సర్కారు మోసాలను ఎండగట్టేందుకే వచ్చా - అప్పులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు**

**- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి నడుం బిగించాం - ఒక్కసారి బీజేపీ అధికారంలోకి వస్తే.. శాశ్వతంగా ఉంటుంది**

**- హైదరాబాద్ బహిరంగసభలో పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా**

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి, మభ్యపెట్టి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరోపించారు. అబద్ధాల పునాదుల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దించేవరకు బీజేపీ కార్యకర్తలు పోరాడుతారని హెచ్చరించారు. తెలంగాణలో ఏడాదిగా ఉన్న ప్రభుత్వం మోసాలను, అబద్ధాల పాలనను ప్రజల ముందు ఎండగట్టేందుకు తాను వచ్చానన్నారు.

శనివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో బీజేపీ బహిరంగసభ నిర్వహించింది. ఈ సభలో జేపీ నడ్డాతోపాటు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్ తదితర బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా ప్రసంగిస్తూ.. తెలంగాణతోపాటు హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని విమర్శలు గుప్పించారు. హిమాచల్‌లో కార్మికులకు పాత పింఛను పథకం, ఐదు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసగించిందని, కర్ణాటకలో అంగన్‌వాడీలకు రూ.15 వేలు ఇస్తామని మోసం చేసిందన్నారు. తెలంగాణలో ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, రైతులకు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12 వేలు, నిరుద్యోగులకు భృతి ఇస్తామని మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అందుకే వీరిని తాను మాయలోళ్లని అంటున్నానని ఎద్దేవా చేశారు. మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 ఇస్తామన్న హామీ, షాదీ ముబారక్, తులం బంగారం, లక్ష రూపాయల నగదు ఏమైందని ప్రశ్నించారు. అప్పులు చేసి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని పేర్కొంటూ.. అధికారంలో ఉన్నంతకాలం అప్పులతో నడిపిద్దామని, ఆ తర్వాత సంగతి తర్వాత అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ధోరణి ఉందని విమర్శించారు. తెలంగాణకు రూ.1.60 లక్షల కోట్లు గ్రాంట్‌గా ఇచ్చామని నడ్డా తెలిపారు. స్మార్ట్ సిటీలు వరంగల్, కరీంనగర్‌లకు రూ.27 వేల కోట్లు కేటాయించామని, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, రైల్వేలకు ఆర్థిక సహకారం అందించామన్నారు. మూడు వందేభారత్ రైళ్లు, జాతీయ రహదారులు, బీబీనగర్‌లో ఎయిమ్స్ వంటి ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేసిందని వెల్లడించారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉండగా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే అధికారంలో ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కసారి అధికారంలోకి వస్తే ఇక శాశ్వతంగా అధికారంలోనే ఉంటుందని, ఈ మేరకు రాష్ట్రంలో కమలాన్ని వికసింపజేయాలని కార్యకర్తలకు నడ్డా పిలుపునిచ్చారు.

**రేవంత్, కేసీఆర్ కవలలు: కిషన్‌రెడ్డి**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ కవల పిల్లల్లాంటివారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కనిపించిన అదే అహంకారం, అదే కుటుంబ పాలన, అదే అవినీతి కాంగ్రెస్ పాలనలోనూ కొనసాగుతోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్‌ఎసల డీఎన్‌ఏ ఒకటేనని, అవి ఒకే తానుముక్కలని ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది కానీ, అవి గాలి మాటలేనని ఏడాది పాలనలో తేలిపోయిందని విమర్శించారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేరాలన్నా, నిజమైన మార్పు రావాలన్నా బీజేపీ అధికారంలోకి రావాలన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం
# ఆవిష్కరణకు రండి

**మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన పొన్నం**

**ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి పిలుపు.. గంటపాటు అక్కడే**

**కేసీఆర్ కోరడంతో భోంచేశా.. ఆప్యాయంగా మాట్లాడారు:మంత్రి**



**మర్కుక్, హైదరాబాద్, డిసెంబరు 7:** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం పలికింది. సోమవారం జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేయాలంటూ కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇందుకు ఆయన శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌసకు వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి వెంట ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, ఇతర అధికారులు ఉన్నారు. మంత్రి, అధికారులు గంటపాటు ఫామ్‌హౌసలోనే ఉన్నారు. అనంతరం పొన్నం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాలకు రావాలంటూ ప్రభుత్వం తరపున విపక్షనేత కేసీఆర్‌ను ఆహ్వానించినట్లు చెప్పారు. తెలంగాణ సమాజంలోని పరస్పర గౌరవం అనే భావనకు పెద్దపీట వేస్తూ, అలాగే తెలంగాణ సమాజాన్నంతా వేడుకలో భాగస్వామ్యం చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్‌కు ఆహ్వానం పలికామని వివరించారు. కేసీఆర్ తమతో చాలా ఆప్యాయంగా మాట్లాడారని చెప్పారు. భోజనం సమయానికి ఫామ్‌హౌసకు వెళ్లామని.. తప్పకుండా భోజనం చేయాలని తమను ఆయన కోరడంతో భోజనం చేశామని వెల్లడించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై బీఆర్‌ఎస్ నాయకులు పలు విమర్శలు చేస్తున్నారంటూ విలేకరులు ప్రశ్నించగా.. పొన్నం సమాధానం ఇస్తూ రాజకీయంగా ఇలాంటివి బయట మాట్లాడుకోవడం సహజం అని, కేసీఆర్‌తో భేటీ సందర్భంగా ఈ విషయం తమ మధ్య చర్చకు రాలేదని చెప్పారు.

**గవర్నర్, కేంద్రమంత్రిని ఆహ్వానించిన పొన్నం**

ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలంటూ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ప్రభుత్వం ఆహ్వానించింది. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి శనివారం రాజ్‌భవన్లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్ దిల్ కుశా అతిథి గృహంలో కలుసుకున్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనాలని, తెలంగాణ తల్లి విగ్రహ అవిష్కరణకు రావాలని కిషన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చొద్దు!

## హైకోర్టులో జూలూరు గౌరీశంకర్ పిల్

**హైదరాబాద్, డిసెంబరు 7:** ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మార్చకుండా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని పేర్కొంటూ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ హైకోర్టులో శనివారం ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుత తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదించడంతోపాటు గర్వకారణంగా భావిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వం విగ్రహం మార్పు ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి రాష్ట్రవ్యాప్తంగా పాతవాటి స్థానంలో కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తే.. ప్రభుత్వ ఖజానా మీద భారీ ఒత్తిడి పడుతుందని జూలూరు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ఏర్పాటుకు రూ.150 కోట్ల వరకు వ్యయం అవుతుందని.. ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం సబబు కాదని తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనపై బీఆర్‌ఎస్ చార్జ్ షీట్



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్ చార్జ్ షీట్ సిద్ధం చేసింది. ఆదివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి హరీష్ రావు చార్జ్ షీట్ విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు తదితరులు పాల్గొననున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయటంలో విఫలమైందని బీఆర్‌ఎస్ ఆరోపించింది. హామీల అమలు విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చుతున్నారని హరీష్ రావు విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ తీరును అసెంబ్లీలో.. ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని గులాబీ పార్టీ నిర్ణయిందని హరీష్ రావు స్పష్టం చేశారు.

**దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచాలి..**

కాగా రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం (ఆర్‌ఆర్‌ఆర్)లో భాగంగా తక్కువ ధరకే తమ భూములను లాక్కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని పలువురు బాధితులు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు.. తమ బాధను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం పుప్పాల్‌గూడలో నివాసం ఉంటున్న మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధితులకు న్యాయం చేయకపోతే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం దివ్యాంగులకు ఇస్తున్న 4,016 రూపాయల పెన్షన్‌ను ఆరువేల రూపాయలకు పెంచాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈనెల 26న జరగనున్న దివ్యాంగుల మహా ధర్నాకు తాను తప్పనిసరిగా హాజరవుతానని తనను కలిసిన దివ్యాంగుల సంఘం నాయకులకు ఆయన హామీ ఇచ్చారు.

**దిశానిర్దేశం**

మరోవైపు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆదివారం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం కానున్నారు. ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మధ్యహాన్నం 1గంటకు సమావేశం అవుతారు. సోమవారం నుంచి తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉభయ సభల్లో బీఆర్‌ఎస్ నేతలు అవలంభించాల్సిన వ్యహ్యాంపై సభ్యులకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

# నడ్డా..అడ్డగోలు మాటలొద్దు

**- దుష్ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలి - నల్లగొండ బహిరంగ సభలో సీఎం రేవంత్**



**తొలి సమయం నల్లగొండ, డిసెంబరు 7:** "అడ్డగోలుగా మాట్లాడొద్దు నడ్డా.." అంటూ సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని హెచ్చరించారు. కేసీఆర్ తరహాలో మాట్లాడొద్దంటూ హితవు పలికారు. "నడ్డా తెలంగాణ గడ్డ మీద అడ్డగోలుగా మాట్లాడవద్దు. ఆయన్నే కాదు.. ప్రధాని మోదీనీ సవాల్ చేస్తున్నా. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యంలో ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. మీ పార్టీ 23 ఏళ్లుగా అధికారంలో ఉన్న, మీరే స్వయంగా 13 ఏళ్ల పాటు సీఎంగా ఉన్న గుజరాత్‌లో ఇలా ఇచ్చారా? మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఒక్క ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చినట్లు నిరూపించగలరా? అలా నిరూపిస్తే, నేను ఢిల్లీ నడిబొడ్డున నిలబడి మీకు క్షమాపణ చెబుతా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి సవాల్ చేశారు. శనివారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో బ్రాహ్మణవెల్లంల-ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని, దామరచర్ల మండలం వీర్లపాలెంలో నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ యూనిట్-2లో విద్యుత్తు ఉత్పత్తిని రేవంత్ ప్రారంభించారు. నల్లగొండలో వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నల్లగొండలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీజేపీ నేతలు కిషన్‌రెడ్డి, ఈటల.. కేసీఆర్, బీఆర్‌ఎసని నకలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. "ఈటల, కిషన్‌రెడ్డీ.. మీరు మారండి. దొంగల సోపతి పట్టి దొంగల బండి ఎక్కకండి.. మీకున్న గౌరవం పోగొట్టుకోకండి" అని రేవంత్ పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్క ఏడాదిలో రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి పథకం ఒక్కటి అమలు చేసినట్లు నిరూపిస్తే, తనతోపాటు తన మంత్రివర్గ సహచరులందరితో కలిసి ఢిల్లీ వెళ్లి క్షమాపణ చెబుతామని సవాల్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారని, వారి హయాంలో చేసిన అప్పులను క్రమపద్ధతిలో తీర్చు తూ, ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అధికారంలో ఉంటే ఉప్పొంగడం, లేకపోతే కుంగిపోవడం తగదని కేసీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా.. తాము జనంలోనే ఉన్నామని, ప్రజల తరపున పోరాడామని.. కేసీఆర్‌లా ఫాంహౌసలో విశ్రాంతి తీసుకోలేదని చెప్పారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన పాత్ర పోషించాలని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. పాలనలో లోపాలుంటే విమర్శించాలని సీఎం ఆహ్వానించారు. కాంగ్రెస్ నేతలు ఎవరూ ఇలా సభకు రాకుండా పోలేదన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి సభలో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి సూచనలు, సలహాలిచ్చారని.. దారితప్పిన రోజు నిలదీసి పోరాడారని గుర్తుచేశారు. మా ఎమ్మెల్యేలను గుంజుకున్నా మల్లు భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహా పంచపాండవులను వెంటబెట్టుకొని మీపై ధైర్యంగా పోరాడారని, నిలదీశారని, సలహాలిచ్చారని రేవంత్ చెప్పారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చొద్దు!

**ప్రజల మనోభావాల్ని దెబ్బతీయొద్దు**

**హైకోర్టులో జూలూరు గౌరీశంకర్ పిల్**

**విచారించనున్న సీజే ధర్మాసనం**



**హైదరాబాద్, డిసెంబరు 7:** ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మార్చకుండా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని పేర్కొంటూ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ హైకోర్టులో శనివారం ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. తెలంగాణ ప్రజలు ప్రస్తుత తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదించడంతోపాటు గర్వకారణంగా భావిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వం విగ్రహం మార్పు ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి రాష్ట్రవ్యాప్తంగా పాతవాటి స్థానంలో కొత్త విగ్రహాలను ఏర్పాటు చేస్తే.. ప్రభుత్వ ఖజానా మీద భారీ ఒత్తిడి పడుతుందని జూలూరు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ఏర్పాటుకు రూ.150 కోట్ల వరకు వ్యయం అవుతుందని.. ప్రజాధనాన్ని ఇలా దుర్వినియోగం చేయడం సబబు కాదని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ పుట్టినరోజైన డిసెంబరు 9న.. ఆమె జన్మదినోత్సవం బహుమతిగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్నారని దీని వెనుక రాజకీయ కుట్రతోపాటు గత ప్రభుత్వం ఆధ్యర్యంలో చేపట్టిన కార్యక్రమాల ఆనవాళ్లను చెరిపివేయాలన్న దురుద్దేశం ఉందన్నారు. ఈ పిటిషన్ త్వరలో చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం ఎదుట విచారణకు రానున్నది. ఇప్పటికే అమలులో ఉన్న కోర్టు ఉత్తర్వులను దాచి పెట్టి మోసం చేయడం ద్వారా భూమిని తమ పేరిట చేయించుకున్న ఇండస్ట్రియల్ ఆయిల్ ప్యూరిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి హైకోర్టు రూ.5 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని నాలుగువారాల్లో హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి జమ చేయాలని పేర్కొంది. బాధ్యులైన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా

# నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు







**తొలి సమయం, ఎల్కతుర్తి, డిసెంబర్ 07**

ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాల సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బైక్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని బస్టాండ్ కూడలి వద్ద నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఎల్కతుర్తి మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఏడాది కాలంలో హుస్నాబాద్ నియోజకవర్గం లో మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో నియోజకవర్గానికి ఎన్నో కోట్ల రూపాయలు అభివృద్ధి సంక్షేమానికి కేటాయించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ఎల్కతుర్తి మండలానికి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఎన్నో సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాయని మునుముందు అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతూ ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో, మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది.రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయడం జరిగింది. దేశంలోని ఏ రాష్ట్రం అమలుపరచని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని తెలిపారు.200 యూనిట్ల ఉచిత కరెంటు ఫ్రీగా బీదలకు అమలుపరచడం జరిగింది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ముందున్నదని తెలిపారు. అదేవిధంగా టిపిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో అమలు చెయ్యని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో అమలు చేస్తునదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సంతాజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు పాక రమేష్, శనిగరపు వెంకటేష్ ,మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్ బాబు, అంబాల స్వామి, మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్( బక్కి) ,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.ఈమధ్య ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను శాలువా కప్పి సన్మానించారు.




# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**ఎంఈఓ సత్యనారాయణ**



**తొలి సమయం, ఎల్కతుర్తి, డిసెంబర్ 07**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎల్కతుర్తి ఎంఈఓ సిహెచ్ సత్యనారాయణ అన్నారు. శనివారం సీఎం కప్ గ్రామస్థాయి పోటీలు ఎల్కతుర్తి లోని కార్మేల్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎంపిక చేసి ఈనెల 10,11వ తేదీలో ఎలకతుర్తిలోని కార్మెల్ హై స్కూల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిలో వెలగాలని సూచించారు. ఎల్కతుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల చెందిన దాదాపు 700 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంన్నారని అలాగే మండలంలోని 19 గ్రామాలలో సీఎం కప్ గ్రామస్థాయి పోటీలను నిర్వహించినట్టు ఆయన తెలిపారు.


**విజేతలు**

ఎలుకతుర్తి గ్రామస్థాయి విజేతలను ఎంఈఓ ప్రకటించారు. వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఎలకతుర్తి, ద్వితీయ స్థానం జిపి ఎలుకతుర్తి , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎలుకతుర్తి, ద్వితీయ సెయింట్ థామస్ హై స్కూల్ సాధించగా, కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ స్థానం జి పి ఎల్కతుర్తి,ద్వితీయ స్థానం మోడల్ స్కూల్ , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఎలుకతుర్తి, ద్వితీయ స్థానం కార్మెల్ హై స్కూల్ , ఖో ఖో బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఎలుకతుర్తి, ద్వితీయ స్థానం మోడల్ స్కూల్ ఎల్కతుర్తి , బాలికల విభాగంలో ప్రథమ స్థానం టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్కతుర్తి,ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఎలుకతుర్తి పాఠశాల విద్యార్థులు విజయం సాధించారని తెలిపారు. విజేతలకు శీలం మల్లేశం మెమోరియల్ స్పోర్ట్స్ క్లబ్ ఎల్కతుర్తి వారి ఆధ్వర్యంలో అతడి కుమారుడు శీలం అనిల్ కుమార్ బహుమతులు అందజేశారు. కుమారుడు గారి ఆధ్వర్యంలో అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు , ఎంపీడీవో ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, ఎల్కతుర్తి విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్, పీ డీ, పీఈటీలు తాళ్లపల్లి రాముడు, శ్రీకాంత్, తిరుపతి, ప్రభావతి, కిరణ్, మౌనిక, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి క్షేత్రంలో అయ్యప్ప స్వాములకు

# భవానీలకు సద్ది ఏర్పాటుచేసిన కొల్లూరి వంశీయులు !





**తొలి సమయం, పెడన డిసెంబర్ 07**

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము లోని శ్రీ హరిహర పుత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారి ఆలయం నందు అయ్యప్ప స్వామి వారి మండలి పూజలలో భాగంగా కొల్లూరి వారి అన్నదమ్ములు కొల్లూరి ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న, మంజులత కొల్లూరి నాగభూషణం, అపర్ణకొల్లూరి రాధాకృష్ణ, ఉష తుమ్మలపల్లి లక్ష్మీనారాయణరావు, వీరవాణి తుమ్మలపల్లి వంశి వర్ధన్, ప్రేమాన్విత దంపతులచే ఉదయం గోపూజ,గణపతి పూజ శ్రీ అయ్యప్ప స్వామి వారికి 26 రకముల ద్రవ్యములతో అభిషేకములు, ప్రత్యేక పూజలు, పడిపూజ కార్యక్రమాలను పట్టణ శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు, భవానిలు పాడిన భక్తి పాటల భజన కార్యక్రమం పలువురి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొల్లూరి వారి అన్నదమ్ములు కొల్లూరి ఆడపడుచులు ఏర్పాటుచేసిన సద్ది అన్న సమారాధన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భవానీలు భక్తులు 200 మంది శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారు తమ సేవలను అందించిన ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఆర్థిక సలహాదారులు సమయమంతుల ముత్యాలరావు కార్యదర్శి మండవల్లి ఖగేంద్ర కార్యవర్గ సభ్యులు కొల్లిపర సుధాకర్ రావు, పాదర్తి కోటేశ్వరరావు సభ్యులు ఉదయగిరి గోపాల్, పాదుర్తి శ్రీను, మల్లవోలు విశ్వనాథం, ఇమ్మడి మోహన్, పరిశి నాగభూషణం, కొల్లూరి భాస్కర్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి సభ్యులు మామిడి రేణుక, పొట్టూరి లక్ష్మి, వడ్లకుంట శశికళ పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొమ్మూరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాముల పూజలు

**తొలి సమయం, కరీంనగర్ డిసెంబర్ 07**

శనివారం ఎక్లాస్ పూర్ గ్రామంలో అయ్యప్ప స్వాములు పూజలు చేసి, ఆర్టట్టు ఊరిగేంపు కార్యక్రమము చేశారు.

ఈ కార్యక్రమంలో చక్రపాణి లక్ష్మి, నారావారి చారి యాంసాని శ్రీ నివాస్,గుండేటి శ్రీ నివాస్, నర్సింగోజు శ్రీనివాస్,చిక్కుల శ్రీ నివాస్,కుమార్,చిక్కుల కిరణ్, చెరుకుపవన్ సాయి,గాజుల శ్రీనివాస్,విశ్వపతి రవిందర్, రాజేష్,అనిల్,వెంకటేష్, సువన్ సాయి,వీరస్వామిలు పాల్లోన్నారు.

## ఘనంగా వాజేడు ఎస్సై సంతాప సభ



**తొలి సమయం, వాజేడు డిసెంబర్ 07**

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం పొందిన ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం ఆత్మీయ మిత్రులు వాజేడు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా వెంకటాపురం సిఐ బండారు కుమార్ పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు హాజరయ్యారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఎస్సై హరీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. తదనంతరం పలువురు మాట్లాడుతూ వాజేడు ఎస్సైగా విధులు నిర్వహించిన హరీష్ ప్రతి ఒక్కరికి దగ్గరగా ఉంటూ సలహాలు సూచనలు ఇస్తూ విధి నిర్వహణలో కూడా ఎంతో మేలుకో పనిచేసేవారని అలాంటి వ్యక్తి అకాల మరణం పొందడం పట్ల పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ నాగారం మాజీ సర్పంచ్ ఆదినారాయణ వాజేడు డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ చంద్ర వర్మ వైద్య అధికారి యోషిత విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమిడి నరసింహారావు ఆర్.ఎం.పి వైద్యుల అధ్యక్షులు శంకర్ దావూద్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అశోక్ వాజేడు వెంకటాపురం మండలాల మీడియా సభ్యులు పాల్గొన్నారు

# విద్యావేత్తకు అవకాశం ఇవ్వండి

**వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ**

**సిరిసిల్ల, వేములవాడ గ్రంథాలయాల్లో ఊట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం**



**తొలి సమయం, సిరిసిల్ల, డిసెంబర్ 07**

ఉద్యోగ,నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న అల్ఫో ర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు... శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిసు న్నారని.. రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి.. తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు... రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని..వెల్లడించారు.. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి గ్రంథాలయాలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు... ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాల ని.. నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## చందుర్తి మండల కమిటీల నియామకం





**తొలి సమయం, చందుర్తి డిసెంబర్ 07**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం సూచన మేరకు రుద్రంగి మండల అధ్యక్షులుగా మీసాల మల్లేష్ పటేల్ ను,చందుర్తి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులుగా హనుమయ్య చారి,మండలం ప్రధాన కార్యదర్శిగా వనపర్తి సతీష్ గా మండల అధికార ప్రతినిధిగా మటకం మల్లేశం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చిగుర్ల మల్లేశం,కార్యదర్శిగా వట్టిమల్ల రవి,బొరిగే ప్రసాద్ లను నియమిస్తూ..శనివారం జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్,అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి, చందుర్తి మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ తదితర బీసీ నాయకులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల ముసాయిదా

**తొలి సమయం, కరీంనగర్ డిసెంబర్ 07**

గ్రామపంచాయతీల సాధారణ ఎన్నికల ముసాయిదా 2025 నిర్వహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం గ్రామపంచాయతీ వార్డుల వారీగా పోలింగ్ కేంద్రంల ముసాయిదా జాబితా అన్ని గ్రామ పంచాయతీలలో , ప్రధాన కూడల్లలో,మండల పరిషత్ ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు ఎంపిడిఓ యాదగిరి తెలిపారు.ఇక్కడ ఎంపీడీఓ కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఏడాదిపాలన సక్సెస్



**తొలి సమయం చర్ల, డిసెంబర్ 07**

శనివారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంకు వచ్చి సంవత్సరం అయినందున చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అమలు పరిచిన సంక్షేమ పథకాల కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీములమర్రి మురళీకృష్ణ, తడికల లాలయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో, మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ కార్డు మంజూరు చేయడం జరిగింది. దేశంలోని ఏ రాష్ట్రం అమలుపరచని రైతు రుణమాఫీ ఏకకాలంలో చేసి దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఫ్రీగా బీదలకు అమలుపరచడం జరిగింది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు పరచడంలో ముందున్నదని తెలిపారు. అదేవిధంగా టిపిసిసి మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో అమలు చెయ్యని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో అమలు చేస్తున్నందున బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీతాత మధు, కాంతారావుకి సవాల్ చేస్తూ, ఎమ్మెల్సీ తాత మధు చర్ల మండలానికి భద్రాచల డివిజన్ కి ఎన్ని నిధులు తీసుకొచ్చారు చెప్పాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు ని విమర్శిస్తే సహించేది లేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన చూసి భద్రాచల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరినాటి నుండి నేటి వరకు అహర్నిశలు పనిచేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించుకున్నారని తెలిపారు. అభివృద్ధి చేయని నాయకులు ,ప్రజలను పట్టించుకొని నాయకులు, ఈ రోజున ఎమ్మెల్యేని విమర్శించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. రాబోయే మూడు నెలలు సంక్షేమ పథకాల జాతర జరుగుతున్నదని కావున ప్రజలందరూ గమనించి కాంగ్రెస్ పార్టీని ఆదరించి, పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలు పేదలకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మడ కం పద్మజ, కిసాన్ రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఇందల గోపాల బుచ్చిబాబు, దేవ భక్తిని రామకృష్ణ, భాస్కరరావు, మాజీ సర్పంచ్ఎలకం నరేంద్ర, ఇరప శ్రీనివాసరావు, సుందర్ సురేష్, తోటమల్ల వరప్రసాద్, బంది వేణు, సంజీవరెడ్డి, మహిళలు నాయకురాలుమాణిక్యరావు లక్ష్మి, కట్ట అమ్మాజీ, కనితి శ్రీనివాసరావు, పూసం సత్యం, సోమరాజు, మచ్చ వెంకటేశ్వర్లు, కేతినేని నరసింహారావు, వేల్పుల శివకుమార్, ఆలం శివ, ఈశ్వర్, బోళ్ల వినోద్, మిడి యం రాజు మరియు కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన జితేందర్ కుమార్, నాగేంద్రబాబు, విద్యాసాగర్ ఆలం శివ కాంగ్రెస్ పార్టీ యువజన భాగంలో వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ ఎన్నికైన వారికి సన్మానం చేయడం జరిగింది. అనంతరం పార్టీ కార్యకర్తలకు నాయకులకు పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేయాలని తెలిపారు.

# విజయకాలనీలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రం

**- కృష్ణార్జునరావు స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభము - వృద్దులకు రగ్గులు పంపిణీ**

**తొలి సమయం చర్ల, డిసెంబర్ 07**

డాక్టర్ బాబా సాహబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తూ స్ఫూర్తి కృష్ణార్జున రావు ఉచిత టైలరింగ్ కేంద్రం ను విజయకాలనీ లో శుక్రవారం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా సాయింత్రం స్ఫూర్తి కృష్ణార్జున రావు ఇంటి ఆవరణ, విజయ కాలనీ లో. జరిగిన సభకు టి .వి . చలం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పరిటాల వెంకట రమణ, మండల విద్యాశాఖఅధికారి హాజరైనారు. గౌరవ అతిధులుగా,రాహుల్ విద్యాలయం ప్రిన్సిపాల్, శ్రీ వర్మ రాజు , మేజర్ గ్రామ పంచాయితీ, చర్ల ఈ.వో, టి.సురేష్ సీనియర్ ఉపాధ్యాయులు, పుప్పాల నర్సింహా రావు ఉపాధ్యాయ నాయకులు, కాక రాంబాబు , రాధా మేడమ్. వేదిక అలంకరించారు. ముఖ్య అతిధి, మండల విద్యాధికారి, శ్రీ పరిటాల వెంకట రమణ, డాక్టర్ . బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్ప మాలతో ఘనంగా నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగలో అనేక చట్టాలను రూపొందించారని, యువత ఆ చట్టాలను అధ్యయనం చేసి దేశ ప్రగతికి పాటు పడాలని,బాగా చదివి విద్యావంతులు అయితేనే దేశ భవిష్యత్తు ధ్యమవుతుందని ఆయన ప్రసంగంలో యువతను కోరారు. అనంతరం కీ. శే. కృష్ణార్జున రావు గారు సమాజంలో ఉన్న నిరక్ష్యరాశ్యతను రూపుమాపుటకు ప్రతి ఒకరు బాగా చదివి విద్యావంతులవుతేనే దేశం బాగుపడుతుందని యువతను, ప్రజలను



ప్రోత్సహించుటకు తన జీవిత కాలామంతా కృషి చేశారని చర్ల ప్రాంత విద్యారంగాన్ని ప్రోత్సహించుటకు స్ఫూర్తి పౌండేషన్ సంస్థను స్థాపించి బీద విద్యార్థులను అనేక విధాలుగా ప్రోటీషించరని, కృష్ణార్జున రావు ఆశయాలను యువత ముందుకు తీసుకవెళ్లాలని కోరారు. అనంతరం గౌరవ అతిధులు గా హాజరైన రాహుల్ విజ్ఞాన్ ప్రిన్సిపాల్, శ్రీ వర్మ రాజు మాట్లాడారు. ఉపాధ్యాయ నాయకులు,కాక రాంబాబు, రాధ మేడమ్, చిట్టి బోతుల వేణు , వి . బాలకృష్ణ, చర్ల మేజర్ గ్రామ పంచాయితీ ఈ.వో టీ . సురేష్, కృష్ణార్జున రావు క్లాసుమేట్ అంకాల శ్రీనివాస రావు, లైబ్రేరియన్ చుక్కబొట్ల వంశీ, కృష్ణార్జున రావు గారు సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. కృష్ణార్జున రావు పేరున ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించుటకు నిర్ణయించు కుని కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కుమారి బీర గిరిజను అందరూ అభినందించారు. అనంతరం ఏం ఈ ఓ ఇతర పెద్దలందరూ కలసి కృష్ణర్జున రావు కుట్టుమిషన్ లను, టైలర్స్ బీర గిరిజ, సరిత, లకు కుట్టు మిషన్లను,(5) వృద్ధులకు రగ్గులను అందజేశారు. అనంతరం ముఖ్యఅతిధి మండల విద్యాశాఖధి కారిని, కృష్ణార్జున్ స్ఫూర్తి పౌండేషన్,చర్ల వారి తరుపున,ఘనంగా సన్మానించారు. కృష్ణార్జున రావు గారు సేకరించిన ప్రముఖుల చిత్రపటాలను,విలువైన గ్రంధాలను, స్ఫూర్తి కృష్ణార్జున రావు గారి జ్ఞాపకార్ధము పాఠశాలల్లో, లైబ్రరీ లో మండల విద్యా వనరుల కేంద్రంలో అలంకరించవలసినదిగా కోరుతూ ఆయా కార్యాలయాల అధిపతులకు,సభాధ్యక్షులు, తిరుపతి వెంకటాచలం అందజేశారు. ఈ కార్యక్రమం కు ఉపాధ్యాయులుశ్రీ బీరబోయిన శంఖర్,రాణి దంపతులు,మచ్చా ప్రవల్లిక,దంపతులు,నవ్య,టీచర్ మరియు, జయ కాలనీ ప్రజలు, హాజరైనారు. చివరగా బీర గిరిజ వందన సమర్పణ చేశారు.

# ఆదివాసీల ఆత్మ బంధువుకు ఘన నివాళులు అర్పించిన ఏజేఏసి

**పెసా చట్ట రూపకర్తను స్మరించుకున్న ఆదివాసీలు**

**ఇందిరమ్మ ఇళ్ళు ఆదివాసీలకే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏ జే ఏ సి**

**పోరుబాట పడతామని ఆదివాసీ సంఘాల హెచ్చరిక**

**ఐటీడీఏ పీవో , ములుగు జిల్లా కలెక్టర్ నెలకు రెండుసార్లు ఏజెన్సీ గ్రామాలను పరిశీలించాలి**



**తొలి సమయం వెంకటాపురం డిసెంబర్ 07**

భగవంతుడు సృష్టించిన భూమి, అడవికి, ఆదివాసీలకు మధ్యను సర్కార్ ఎవరని నిలదీసిన బ్రహ్మ దేవ్ శర్మ ఐ ఏ ఎస్ 9వ వర్ధంతి సభ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పూనెం ప్రతాప్ అధ్యక్షతన ఈ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బీడీ శర్మ కు ఘన నివాళు లు అర్పించారు. ఆదివాసీల ఆత్మ బంధువు, ఆదివాసీ హక్కుల గొంతుక బీడీ శర్మ అని ఆదివాసీ నాయకులు అన్నారు. బీడీ శర్మ ఆదివాసీల పక్షాన సుదీర్ఘ పోరాటం చేశారని అన్నారు. ఆదివాసీల స్వయం పాలన కోసం నాటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆదివాసీల ఆత్మ బంధువును కోల్పోవడం బాధాకరం అన్నారు. మొట్టమొదటి ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ గా పని చేసి ఒక్కరూపాయి జీతం తీసుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసే క్రమంలో ఎన్నో దాడులు రాజ్యం నుండి ఎదురుకున్నట్లు వారు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ సంపదను కొల్లగొడుతూ వారి ఉనికి లేకుండా చేస్తున్నారని ఎన్నో ప్రజా పోరాటాలు చేశారని అన్నారు. దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశంలో ఆదివాసీలు స్వేచ్ఛ, స్వాతంత్రం కోల్పోయారని బీడీ శర్మ పదే పదే మాట్లాడినట్టు నాయకులు గుర్తు చేశారు . బీడీ శర్మ కు ఆదివాసీ సమాజం ఎంతో రుణపడి ఉంద న్నారు. బీడీ శర్మ అడుగు జాడల్లో ఆదివాసీ సమాజం నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమన కాండ కొనసాగిస్తూ ఏజెన్సీ సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల సంవత్సరాలుగా అడవులను, సహజ సంపదను ఆదివాసీలు కాపాడితే అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాన్ని వల్లకాడుగామారుస్తాన్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంత విచ్చిన్నానికి గిరిజనేతర రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీలు రాజకీయ పార్టీలను గ్రామాల నుండి బహిస్కరించాలన్నారు. ఆదివాసీ చట్టాల అమలు చేయాలని రాజకీయ పార్టీలు ఎందుకు మాట్లాడడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీల పేరుతో ఆదివాసీలను విడగొట్టి గిరిజన చట్టాలను అమలు కాకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల కుట్రలు బయట పెట్టేందుకు ఆదివాసీ సంఘాలు త్వరలోనే ప్రజలు మధ్యకు వెళు నున్నట్లు ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ళు ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం వలస గిరిజనేతరులకు ఇళ్ళు కేటాయించడం తో ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి గిరిజన చట్టాలను తుంగలో తొక్కు తున్నట్లు మండిపడ్డారు. గిరిజన సలహామండలి ఆమోదం లేకుండా షెడ్యూల్డ్ ప్రాంతం లో వలస గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తే ప్రభుత్వం పైన పోరాటం తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణమే ఉప సంహరించు కోక పోతే ఆదివాసీ సంఘాలు పోరుబాట పడతాయని హెచ్చరిక జారీ చేశారు. ఆదివాసీలంతా ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పక్షాన నిలబడితే, ప్రభుత్వం మాత్రం ఆదివాసీలను వంచన చేస్తోందన్నారు. వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి వెళ్లి పోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్, జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, జిల్లా నాయకులు కుచ్చింటి చిరంజీవి, జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు రేగా గణేష్, కుంజ మహేష్, గోపి గోపినాథ్, మాంతయ్య, సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకున్న ఇచ్చిన నేరం

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**తొలి సమయం హన్మకొండ, డిసెంబర్ 07**

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేది నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తున్న అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగహన కల్పించడం కోసం ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కాలేజీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పోలీస్ కమిషనర్



చేతుల శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బహుమతి ప్రధానం చేశారు. అలాగే ఈ వారోత్సవాల సందర్భంగా ఏడాది అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారిపై ఫిర్యాదు చేయడంతో కోర్టు సాక్ష్యాన్ని ఇవ్వడంతో అవినీతి అధికారికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడటంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రాంతానికి చెందిన బాలేం వీరబద్రం ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసిబి డి. ఎస్పీ సాంబయ్య, ఇన్స్పెక్టర్లు సాట్ల రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో మహిళా హత్య



**తొలి సమయం చర్ల డిసెంబర్ 07**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గత రాత్రి నక్సలైట్లు హృదయ విదారక ఘటనకు పాల్పడ్డారు. సీఆర్పీఎఫ్ క్యాంపుకు కిలోమీటరు దూరంలో నక్సలైట్లు అంగన్‌వాడీ సహాయకురాలు లక్ష్మిని ఆమె కుమారుడి ముందే గొంతు కోసి హత్య చేశారు. రాత్రి 8 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. దుండగులు లక్ష్మిని ఆమె ఇంటి నుండి బయటకు లాగి పదునైన ఆయుధాలతో దాడి చేశారు. నక్సలైట్లతో జరిగిన ఘర్షణలో లక్ష్మి కొడుకు తన తల్లిని కాపాడేందుకు ప్రయత్నించాడు. హత్య అనంతరం దుండగులు అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణ హత్యకు నక్సలైట్ల మద్దతు ఉన్న ఏరియా కమిటీ బాధ్యత వహించింది. లక్ష్మిని పోలీస్ ఇన్‌ఫార్మర్ అని కరపత్రం విడుదల చేస్తూ ఆరోపించారు. ఈ ఘటనను అదనపు ఎస్పీ చంద్రకాంత్ గవర్ణ ధృవీకరించారు. ఈ హింసాత్మక ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. నక్సలైట్లపై చర్యలు ముమ్మరం చేస్తామని పోలీసులు చెబుతున్నప్పటికీ, ఈ ఘటన నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రశ్నలు లేవనెత్తింది.

# దండకారణ్యంలో మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం

**నిత్యావసర వస్తువులు ,పుస్తకాల ,గ్యాస్ సిలెండర్ స్వాధీనం**

**తొలి సమయం చర్ల డిసెంబర్ 07**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నారాయణపూర్ జిల్లాలోని సోన్‌పూర్–కొహ్కామెట్ట ఏరియా పోలీస్ స్టేషన్‌లోని వాలా, కొంగే, కందుల్‌పాడ్, పంగుర్ మరియు పరిసర ప్రాంతాలలో మావోయిస్టుల ఉనికి గురించి తెలియజేయడానికి డిఆర్‌జి బిఎస్ఎఫ్ సంయుక్త పార్టీని పంపారు. గాలింపు చర్యలు చేపడుతున్న సమయంలో అడవిలో గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆయుధ తయారీ యంత్రం లభించగా, తొలిసారిగా నక్సలైట్ల డంప్ మెటీరియల్‌లో ఎల్‌జీపీ, ఆక్సిజన్ సిలిండర్ లభ్యమయ్యాయి. అటవీప్రాంతంలోమెటీరియల్ దొరకడం ఆశ్చర్యకం ˜మని, నక్సలైట్ల డంప్ మెటీరియల్‌ను భద్రతా బలగాలు అక్కడికక్కడే ధ్వంసం చేశాయని పోలీసులు పేర్కొన్నారు. నారాయణపూర్ డీఆర్‌జీ, బీఎస్‌ఎఫ్ సంయుక్తంగా చర్యలు చేపట్టాయి. వాలా–పంగూర్ గ్రామ అటవీప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలు ఎల్‌పీజీ సిలిండర్, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్, ఫోల్డబుల్ చైర్, డిటోనేటర్, నక్సలైట్ యూనిఫాం, పిత్తు బ్యాంగ్, సోలార్ ప్లేట్, వెపన్ మేకింగ్ మెషిన్, పెద్ద ఛాతీ, లభ్యమైనట్లు ఎస్పీ ప్రభాత్‌కుమార్ తెలిపారు. నారాయణపూర్ పోలీసులకు ఆయిల్ టిన్, సబ్బు ఇతర నక్సలైట్ల సాహిత్యంతో పాటు పెద్ద మొత్తంలో నక్సలైట్ పదార్థాలు కనుగొనబడలేదు. ఇలాంటి మెటీరియల్ దొరకడం పోలీసులకు చాలా ఆశ్చర్యం కలిగించింది.

# కన్నులపండుగగా సుబ్రహ్మణ్య షష్ఠి పూజ

**తొలి సమయం చర్ల డిసెంబర్ 07**



శనివారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా మన తేగడ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి దేవాలయంలో ఉదయం 5 గంటల నుండి మహా గణపతి పూజా కార్యక్రమం తో ప్రారంభము సుబ్రహ్మణ్య స్వామి షష్టి కార్యక్రమాలు. సర్ప రూపములో ఉన్న నాగ బంధమునకు అంతర మండపమ్ లో కొలువు తీరిన సుబ్రహ్మణ్య స్వామి మూల మూర్తికి విశేష రుద్రాభిషేకములు మరియు అష్టోత్తర పూజా కార్యక్రమాలు మరియు హవనం అతి వైభవం గా జరిగాయి. శ్రీమాన్. యల్లమందల. శ్రావణ్ కుమార్ నాగవేణి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు యల్లమందల. భాను ప్రకాష్ కార్యక్రమాలు చేయించారు. నాగ బంధ అభిషేకమునకు సుబ్రహ్మణ్య స్వామి అభిషేక ద్రవ్యములకు అయ్యే ఖర్చును శ్రీమాన్. పేకెటి. సుబ్బారావు మాధురి దంపతులు తేగడ వారు అందించారు. ఈ పూజా కార్యక్రమానికి ఐనవోలు రమేష్ నాగేశ్వరి దంపతులు మరియ విధ్యశ్రీ. వెంకట రమణ శివ ప్రతాప్ ప్రవీణ్ నాగేంద్రయ్య,రామ కృష్ణ దాట్ల. వెంకటేశ్వర రాజు భాను దంపతులు విష్ణు డాక్టర్ కుమారి దంపతులు అలవాల రవి విజయ దంపతులు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. సాయింత్రం విశేష సుబ్రహ్మణ్య భజన కార్యక్రమ నిర్వహణ ప్రసాద వితరణ జరిగింది.

# విద్యార్థులకు సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించండి

**ఆర్ టి సి సూపరింటెండెంట్ కి బీఎస్పీ నాయకుల వినతిపత్రం**

**తొలి సమయం,చర్ల డిసెంబర్ 07**



దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సాయంత్రపు వేళ బస్సు ని ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో భద్రాచలంలోని ఆర్ టి సి సూపర్ ఇంటెండెంట్ నీ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల నారాయణ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా నరసాపురం విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదని దాని కారణంగా బహుజన వర్గాల బిడ్డలైన విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సందర్భంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు బస్సు లేని కారణంగా ఆటో ఎక్కుతూ ఆర్థికంగా నష్టపోతున్నారనీ ప్రమాదకర ప్రయాణాలను కొనసాగిస్తున్నారు ఆర్టీసీ అధికారులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి దయనీయ పరిస్థితిని అర్థం చేసుకొని తక్షణమే నరసాపురం విద్యార్థులకు సాయంత్రపు వేల బస్సుని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనియెడల భవిష్యత్తులో విద్యార్థు లను విద్యార్థుల తల్లిదండ్రులైన బహుజన ప్రజలని ఐక్యం చేసి ఉద్యమాన్ని నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# ఉచిత పథకాలపై ప్రజలే నిలదీయాలి !



**తొలి సమయం హైద్రాబాద్,**

అధికారం కోసం పాలకులు ప్రజలను ఓటు బ్యాంకుగా చేసుకుని పథక రచన చేస్తున్నారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా పథకాలను రూపొందిస్తున్నారు. సంంక్షేమం అన్న ముసుగు తగిలించి దేశ, రాష్ట్ర ఖజానాలను గుల్ల చేస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు. ఇలాంటి దుబారా పథకాలను నిలువరించాలి. ప్రజలు కూడా నిలదీయాలి. తమ చేతిక ఇఎముక లేదన్నట్లుగా నగదు జమ చేస్తున్నారు. ఎపిలో అయితే బటన్ నొక్కుడు..నగదు జమచేయడం నిత్యకృత్యంగా మారింది. తెలంగాణలో కూడా గత ప్రభుత్వం దళితబంధు, రైతుబంధు వంటి పథకాలతో బొక్కసాన్ని కొల్లగొట్టింది. అధికారం పోయాక ఇప్పుడు అవే పథకాలు అమలు చేయాలంటూ ప్రజలను రెచ్చగొడుతోంది. ఇది అభివృద్ధి, సంక్షేమం ఎలా అవుతుందో చెప్పలేకపోతున్నారు. ఇలాంటి పథకాలపై ప్రజలే నిలదేసేలా చైతన్యవంతులు కావాలి. ప్రజలు చెమటోడ్చి కట్టిన పన్నుల డబ్బులను ఇలా దుబారా చేయడంపై నిలదేసే రోజులు రావాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే..పాలకులు అధికారం కోరుకుంటున్నారు. ఎంతకు తెగించి అయినా అధికారం లోకి రావడమే లక్ష్యంగా అనేకానేక ఉచిత పథకాల హామీలను గుప్పిస్తున్నారు. ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న విన్యాసాలతో దేశ,రాష్ట్రాల ఆర్థిక ముఖచిత్రం మారిపోతోంది. అభివృద్ధి పడకేస్తోంది. నిరుద్యోగం పెరుగుతోంది. వస్తూత్పత్తి పడిపోతోంది. నిరంతరంగా ఏదో ఒక పథకం పేరుతో నగదు బదిలీలు జరుగుతున్నాయి. దీనికి కాంగ్రెస్, బిజెపిలతో పాటు ప్రాంతీయ పార్టీల నేతలంతా బరి తెగిస్తున్నారు. పేదరికం నుంచి ప్రజలను బయటపడేసే ఉద్దేశ్యంతో చేస్తున్న ఆర్భాటాలతో పథకాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు అవుతున్నాయి. 75 ఏళ్లు దాటినా ఇంకా పేదల పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు. ఇలా నగదు బదిలీ పథకాలతో బొక్కసం గుల్ల చేస్తున్నారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వగలిగే స్థితిలో ఉండడం లేదు. ఉపాధి, ఉద్యోగరంగాలను బలోపేతం చేసే చర్యలు చేయడం లేదు. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా అందుకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఆదుకోవడం లేదు. ఉన్న పరిశ్రమాలను మూసేస్తున్నారు. లాభాల బాటలో ఉన్న సంస్థలను తెగనమ్మే స్తున్నారు. దేశంలో ప్రజలు అన్నమో రామచంద్రా అంటున్నా పట్టించుకోవడం లేదు. రైతుబంధు, ఉచిత విద్యుత్, ఉపాధిహామీ, కిలోరూపాయి బియ్యంలాంటి పథకాలన్నీ దండగమారివే అయినా కొనసాగి స్తున్నారు. గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్న వేళ మార్పునకు నాందీప్రస్తావన కావాలి. పేద ప్రజలకు తాము అధికారం లోకి వస్తే ఉచిత పథకాలతో లబ్దిచేకూరుస్తామని రాజకీయ పార్టీలు, నేతలు, ఎన్నికలవేళ చేస్తున్న వాగ్దానాల పట్ల ప్రజలు అప్రమత్తం కావాలి. ఉచిత వాగ్దానాలు సాధారణ బడ్జెట్‌ను మించి ఉంటున్నా యని, ఇలాంటి జనాకర్షక హామీలు గుప్పించడం తీవ్రమైన అంశమని గుర్తించాలి. గతంలో సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి అభిప్రయామే వెలిబుచ్చింది. ఇకనుంచైనా ఉచిత వాగ్దానాల వర్షం కురిపించే రాజకీయ పక్షాలను, నేతలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో నిలదీయాలి. తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి ప్రభుత్వానికి అవకాశం లేదు. గత ప్రభుత్వం చేసిన అప్పుల నుంచి బయటపడడం ఎలా అన్నదే ప్రస్తుతం ఉన్న సమస్య. ఎన్నికలకు ముందు ప్రజానిధులతో ఉచిత తాయిలాలు ప్రకటిస్తూ, ఉచిత హామీలిస్తున్న పార్టీల ఎన్నికల గుర్తును స్తంభింపజేయాలని, రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అయినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల ముందు మరోమారు ఈ సమస్య చర్చ కావాలి. ఉచితాలపై ప్రజలే నిలదీయాలి. మనకెందుకు లే అని అనుకుంటే మనలను నిండా ముంచుతారు. అందుకు తెలంగాణలో కెసిఆర్ ఏలుబడే చక్కటి ఉదాహరణ. ఎపిలో జగన్ పాలన కూడా అందుకు ఉదాహరణెళి. రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్న తీరును ప్రజలు చైతన్యవంతులయి ఎక్కడిక్కడ నిలదీయాలి. ఈ ఎన్నికల్లోపే ఇది చేయగలమా? వచ్చే ఎన్నికల వరకైనా చేయగలమా? అన్నది ఆలోచించాలి. ఉచిత హామీలకు అయ్యే ఖర్చు సాధారణ బడ్జెట్‌ను మించిపోతోందని గతంలో సుప్రీం సిజె గా పనిచేసిన జస్టిస్ ఎన్‌వి రమణ చేసిన వ్యాఖ్యలు మననం చేసుకోవాలి. ఓటర్ల నుంచి రాజకీయ లబ్ది పొందటం కోసం అనుసరిస్తున్న జనాకర్షణ విధానాలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం. దీనిపై నిషేధం విధించాల్సి ఉంటుందని కూడా అప్పట్లో ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చాలా తీవ్రమైన సమస్య అంటూ...మార్గదర్శకాలను రూపొందించాలని గతంలో ఎన్నికల సంఘానికి సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం కూడా తనకుతాను నియమావళిని నిర్దేశించుకుని రాజకీయ పార్టీలను కట్టడి చేయాల్సి ఉంది. అధికారం కోసం... అధికార వనరులపై పెత్తనం కోసం రాజకీయ పార్టీలు చేస్తున్న విన్యాసాలే ఈ ఉచిత పథకాలుగా చెప్పుకోవాలి. ఎపిలో నిరంతరాయంగా డబ్బుల పంపిణీ కార్యక్రమం మనకు కళ్లకు కనపడుతోంది. జగన్ తనతాత ముత్తాతలు సంపాదించిన ఆస్తి నుంచి పంచి పెడుతున్నట్లుగా ఎపిలో బొక్కసం ఖాళీ చేస్తున్నారు. కెసిఆర్ కూడా అప్పులతో ఆస్తులు సృష్టించానని చెప్పి తెలంగాణను అప్పుల కుప్పగా తయారు చేశారు. ఈ అప్పులు తేర్చడానికి వేలకోట్లు వడ్డీలకే చెల్లించాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి నేతలను నమ్మితే మనలను మనం అంగట్లో అమ్ముకోవడం తప్ప మరోటి కాదు. అధికారంలోకి రావడానికి పథకాలు ప్రకటించడం.. అధికారం లోకి వచ్చాక దానిని నిలుపుకోవడానికి నగదు బదిలీ పథకాలు ప్రవేశ పెట్టడం బాగా అలవాటు చేసుకున్నారు. ప్రజలు చెమటోడ్చి పన్నులు కడితే అభివృద్ధి పనులతో సంపదను సృష్టించాల్సిన నేతలు సంపదనలు హారతి కర్పూరంలా హరించి వేస్తున్నారు. మోడీతో సహా కెసిఆర్, జగన్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్ లాంటి సిఎంలంతా ఇందుకు అతీతులు కాదు. ఏదో విధంగా అధికారాన్ని కాపాడు కోవాలన్న లక్ష్యంతో చేస్తున్న పథకాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారు. విద్య,వైద్యం అందకుండా పోతోంది. రవాణా మార్గాలు నేటికీ అభివృద్ధి జరగడం లేదు. ఎన్నికలు వచ్చినపుడల్లా కొత్తకొత్త ఉచిత పథకాలు వచ్చి చేరుతున్నాయి. ఖర్చుల భారం పెరగ డంతో ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసేస్తున్నారు. అదేమంటే అభివృద్ధికి అప్పులు తప్పవంటున్నారు. దేశవ్యాప్తంగా నడుస్తున్న ఉచిత పథకాల వ్యాప్తిని చక్కదిద్దేందుకు చర్చించాలి. రాజకీయ పార్టీలను నిలదీయాలి.

## మసకబారుతున్న సిబిఐ సమర్థత

**కేసులను తేల్చడంలో నిర్లక్ష్యం**

**ఐదేళ్లయినా కొలిక్కిరాని వివేకా హత్యకేసు**

**కడప:** సిబిఐ చేపడుతున్న కేసుల్లో ఎన్ని నిజాలు నిర్ధారణ అయ్యాయో తెలియడం లేదు. ఎన్ని కేసులు బయటకు వచ్చాయో తెలియడం లేదు. ఇటీవలి కాలంలో కొన్ని కేసులు మాత్రం కేవలం బెదిరింపులకే పరిమితం అవుతున్నాయి. లిక్కర్ కేసులో నిజాలు రాబట్టలేకపోయారు. అంతెందుకు ఐదేళ్లయినా వైఎస్ వివేకాను హత్య చేసిన వారెవరో తేల్చలేదు. నిర్ధారించలేదు. సరికదా కేసును కొలిక్కి తీసుకుని రాలేదు. ఈ కేసులో ఆరోపణలు, విచారణలు ఎదుర్కొంటున్న వారంతా అమయకులని సిఎం జగన్,సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. సొంత చిన్నాన్న హత్యకేసును కొలిక్కి తేవాలన్న దక్షత కూడా లేకుండా పోయింది. నిజానికి అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం సిఐడిని ఉపయోగించి అనేకానేక కేసులను తవ్వుతూ..అనుమానం ఉన్నవారినల్లా బొక్కలో తోస్తోంది. కానీ వివేకానంద రెడ్డి హత్య కేసులో మాత్రం మిన్నకుంటోంది. ఇక్కడే అందరికీ అనుమానాలు వస్తున్నాయి. సొంత చిన్నాన్న హత్య కేసును ఛేదించలేని చేవ చచ్చిన పాలకుడిగా జగన్ ప్రజల ముందు నిలిచాడు. మానాన్నను చంపినవాళ్లను ఇంకెప్పుడు పట్టుకుంటారని దారుణ హత్యకు గురైన వై.ఎస్. వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అడిగిన సూటి ప్రశ్నకు నేటికీ సమాధానం దొరకలేదు. సోదరుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని స్వయంగా ఆమె ఆవేదన వ్యక్తంచేయడం కూడా జగన్ వైఫల్యాన్ని ఎత్తి చూపింది. ఈ కేసును హైదరాబాద్‌కు బదలాయించిన తరవాతనే కొంత కదలిక వస్తోంది. అయినా సిబిఐ కూడా దీనిని తేల్చలేక పోయింది. వివేకా హత్యను ఎవరో కానీ చాలా తెలివిగా చేశారని అనిపిస్తోంది. ఎవరికీ చిక్కకుండా ఉంటున్న చిక్కడు దొరకడు ఎవడో సిబిఐ కూడా పట్టుకోలేక పోతున్నది. అంటే పక్కా ప్రణాళికతోనే చేశారని అనుకోవాలి. ఆనవాళ్లు లేకుండా..అనుమానాలు రాకుండా...విచారణలో దొరక్కుండా హత్యను చాలా పక్కగా చేశారని అర్థం అవుతోంది. సిబిఐ కూడా ఈ విషయంలో కూపీలాగ లేకపోతున్నది. మరోవైపు సిబిఐ విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డిని విచారించడం తో వైసిపి ఎందుకనో ఉలిక్కిపడుతోంది. అవినాశ్ రెడ్డి అమాయకుడని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వాపోతున్నారు. రాజకీయంగా అడ్డు తొలగించుకునేందుకే వివేకాను హత్య చేశారన్న ప్రాథమిక అంచనా అంటూ ప్రచారం సాగుతోంది. ఇది నిజమా కాదా అన్నది సిబిఐ దర్యాప్తులో బట్టబయలు కానుంది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, అవినాశ్ రెడ్డిలకు మాత్రం కేసును త్వరగా తేల్చి నిందితులను పట్టుకోవాలన్న పట్టుదల ఎక్కడా కానరావడం లేదు. పులివెందులలో తమ బంధువులు కాకుండా బయటి వ్యక్తులు వచ్చి హత్య చేసే అవకాశమే లేదని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిపై తనకు అనుమానం ఉందని డాక్టర్ సునీత.. గతంలోనే చెప్పారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఎటూ తేల్చకపోవడంతో సిబిఐ పనితీరుపైనా అనుమానాలు పెరుగు తున్నాయి. నిజానికి వివేకా పట్ల గౌరవం ఉండివుంటే ఈ కేసులో సిఎం జగన్ సీరియస్‌గానే స్పందించి ఉండేవారు. డాక్టర్ సునీత ప్రశ్నలకు, సందేహాలకు సమాధానం చెప్పవలసి వస్తుందనే మౌనంగా ఉంటున్నారా అన్నది కూడా అర్థం కావడం లేదు. కోడికత్తి కేసు కూడా ఇలాగా నీరుగారి పోతోంది. జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే వివేకా హత్య కేసును ఛేదిస్తారని అంతా భావించారు. కానీ నీరుగార్చే ప్రయత్నాలను ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి చేశారన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. ఎందుకంటే చంద్రబాబు హయాంలో హత్య కేసును దర్యాప్తు చేయడానికి నియమితులైన అధికారులను జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బదిలీ చేశారు. వారిలో కొందరికి పోస్టింగులు కూడా ఇవ్వలేదు. హత్య కేసును నీరుగారుస్తున్నారన్న అనుమానం రావడంతో వివేకా సతీమణి హైకోర్టును ఆశ్రయించారు. తన భర్త హత్య కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకున్నారు. సీబీఐ దర్యాప్తు విషయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక యూటర్న్ తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక సీబీఐ దర్యాప్తు అవసరం లేదని ప్రభుత్వం తరఫున అఫిడవిట్ దాఖలు చేయడం జరిగింది. దీంతో కేసును త్వరితగతిన ఛేదిస్తారని అంతా భావించారు. కానీ అలాంటిదేమీ లేకుండా పోయింది. సొంత బాబాయ్‌ని దారుణంగా చంపినవారిని పట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఆధీనంలోని పోలీస్ శాఖ ఎందుకు విఫలం అయ్యిందనేదానికి సమాధానం లేదు. అలాగే హత్య ఎవరు చేశారో..ఎందుకు చేశారో పక్కన పెడితే జగన్‌కు ఇందులో ఆసక్తి లేకుండా పోయిందన్నది వాస్తవం. అందువల్ల ఆయన ఈ కేసును పెద్దగా పట్టించుకోవడం లేదు. వైఎస్ షర్మిల కూడా విచారణ జరగాలని కోరుకుంటున్నారు. దోషులు పట్టుబడాల్సి ఉందంటున్నారు. కానీ కుటుంబంలో ఎక్కడా వివేకానంద మర్డర్‌పై సీరియస్‌గా మద్దతు దక్కడం లేదు. ఈ హత్య కేసులో సిబిఐ విచారణ ద్వారా నిజాలు వస్తాయని భావించినా..సిబిఐ కూడా తేల్చలేకపోయింది.

# దేశ హితం కోసమే ఉమ్మడి పౌరస్మృతి !

**తొలి సమయం హైద్రాబాద్,**

ఉమ్మడి పౌరస్మృతి అనగానే రాజకీయపార్టీలు, మత ఛాందసవాదులు గొంతు చించుకోవడం అలవాటు చేసుకున్నారు. ప్రజలందరి రక్తం ఒక్కటే అంటున్న కమ్యూనిస్టులు సైతం ద్వంద్వ నీతిని అవలంబి స్తున్నారు. దురాచారాలను అణచివేసే క్రమంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్న భారత్‌లో ఉమ్మడి పౌరస్మృతి ఓ ఆవశ్యకతగా గుర్తించాలి. గతంలో ఎన్నో దురాచారాలను మనం రూపు మాపుకున్నాం. బాల్య వివాహాలను రద్దు చేశాం. సతీసహగమనాన్ని రద్దు చేశాం. అలాగే అనేక మార్పులకు ప్రపంచం లోనవు తున్న వేళ ప్రజలకు చట్టం అన్నది ఒకే రకంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన అచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపజేయడం.ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవన భృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా వేర్వేరుగా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ భేదాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపజేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్యం÷-ర వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటి వరకు దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫావ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలయ్యింది. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి వల్ల దేశంలో సమానత్వం లభిస్తుంది. కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్న వారంతా కేవలం ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనాలు ఆశించేవారుగానే చూడాలి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు వీలుంది. దీనిని ఎవరూ కాదనడం లేదు. చట్టం విషయంలోనే మతాల ఆధారంగా ఉండరాదన్నది ఆకాంక్ష. అయితే భిన్న మతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో ఉమ్మడి సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం అన్న వాదన తెస్తున్నారు కొందరు.

హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేక భిన్నమైన నమ్మకాలు, విశ్వాసాలు ఉంటాయి. అవి వేరు..చట్టాలు వేరని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించే వాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌర స్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీని కంటే ముందే పలు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఇలా రాష్ట్రానికో చట్టం, మతానికో చట్టం,ప్రాంతానికో చట్టం ఉండడం వల్ల గందరగోళంగా ఉంది. దీనిని తొలగిస్తే తప్ప దేశంలో ఏకీకరణ సాధ్యం కాదు. ప్రజల్లో ఐక్యత రాదు. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందకంటే మతం ఆధారంగా చట్టాలు చేస్తూ పోతే ఇప్పటికే దేశం కులాలు, మతాలు, ప్రాంతాలుగా విభజింపబడింది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యం చేసుకోవాలని ప్రభుత్వం కూడా భావించడం లేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకు రావాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. డెబ్బయి అయిదేండ్ల స్వాతంత్ర్యంలో ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి! స్త్రీలను ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఇతర కులాలకు వర్తింపజేయాలి**

**- పోలాడి రామారావు డిమాండ్**



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్ 7:**

వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అమర్యాదకర వ్యాఖ్యలను రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగిన విధంగా లేవని , బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం సరైందికాదన్నారు. తమ పార్టీ శాసనసభ్యుని అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలు ఓసీల మనోభావాల దెబ్బతీశాయని, ఆయన వ్యాఖ్యలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశామని తెలిపారు. కులం పేరుతో దూషిస్తే ఎస్సీ, ఎస్టీ వర్గీయులకు వర్తింపజేసే అట్రాసిటీ చట్టాన్ని, ఇతర అన్ని కులాలకు వర్తింపజేసి సామాజిక సమన్యాయం పాటించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొత్తకొండ రవీందర్రావు, పెండ్యాల రాంరెడ్డి, తీగల లక్ష్మణరావు, అండెం రమణారెడ్డి, జిల్లాల అంజయ్య, శ్రీరాంభట్ల దీపక్ బాబు, జనగామ చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్థూలకాయంతో గుండెపై ప్రభావం

**ఆహారపు అలవాట్లు మార్చుకోవాల్సిందే**

**న్యూఢిల్లీ :** స్థూలకాయాన్ని వ్యాధిగా పరిగణించాలి. దీని ప్రభావం గుండెపై ఉంటుంది. గుండెపై కొవ్వు పేరుకుపోవడం వల్ల గుండె పనితీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అటువంటి పరిస్థితిలో స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారు. గుండె ఆరోగ్యం దెబ్బ తింటే శ్వాస వ్యవస్థ పాడై, శ్వాస పీల్చుకోవడంలో అనేక ఇబ్బందులు పడతారు. గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల ధమనుల్లో ఇబ్బందులు ఏర్పడతాయి. స్థూలకాయం వలన శరీరం బరువు పెరగడంతో కీళ్ల నొప్పులతో ఇబ్బందులు పడతారు. బరువులు ఎత్తినప్పుడు కీళ్లలో నొప్పి మొదలవుతుంది. శరీర బరువు మరింత పెరిగితే, అప్పుడు కీళ్ళపై భారం పడుతోంది. కీళ్లు, పాదాల ఆరోగ్యం చెడిపోకుండా మొదటి నుంచి బరువు అదుపులో ఉంచుకోవాలి.శరీర కొవ్వును ఖచ్చితంగా కొలవడం చాలా కష్టం. బాడీ మాస్ ఇండెక్స్ (బి.ఎం.ఐ) ఆరోగ్యకరమైన బరువును నిర్ణయించడానికి ఒక ప్రసిద్ధమైన మార్గం. భారతదేశంలో బి.ఎం.ఐ 23 కంటే ఎక్కువ ఉంటే, అప్పుడు అధిక బరువుగా పరిగణిస్తారు. అయితే బి.ఎం.ఐ స్థాయి 30 కంటే ఎక్కువ ఉంటే అప్పుడు ఆ పరిస్థితిని ఊబకాయం అంటారు. ఈ స్థూలకాయాన్ని తేలికగా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులకు గురవుతారు. వివిధ వ్యాధుల బారినపడే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరిస్తారు. శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కిడ్నీ, కాలేయంలో కొవ్వు పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ కొవ్వు ఒక రకమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఈ కారణంగా కిడ్నీ, కాలేయం పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ అవయవాలు సరిగా పనిచేయలేవు. కొవ్వు పట్టిన కాలేయానికి తగిన చికిత్స చేయకపోతే కాలేయం విఫలమై ప్రాణాంతక పరిస్థితికి దారి తీస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఊబకాయం ఉన్నవారిలో తక్కువ స్పెర్మ్ ఉత్పత్తి అవుతుంది. పెరిగిన శరీరం. చక్కెర అధికంగా ఉత్పత్తి చేస్తూ మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అందుకే పిల్లల్ని సాధ్యమైనంతవరకు ఆటల వైపు దృష్టి మళ్లించాలి. పెద్దవాళ్లువ్యాయామం అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచిస్తున్నారు.

## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం

**జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం**

**అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న వైద్యారోగ్యశాఖ**

**విశాఖపట్టణం:** యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

## కోతుల బెడదతో ప్రజల ఆందోళన

**వరంగల్:** కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పెంచాలని, కోతులను అడవులకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులు పట్టేవారిని ప్రోత్సహించి వారికి ఉపాధి కల్పిస్తే గ్రామాల్లో బెడద ఉండదని అంటున్నారు. అలాగే పంటపొలాలకు కూడా నష్టం ఉండదని అంటున్నారు. అయితే కోతులకు అడవుల్లో ఆవాలసాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసం లేకుండా చేయాలి. అడవుల్లో నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు నాటాలనిని చెప్పారు. ఇదిలావుంటే అడవుల్లో కోతులకు అనుకూల వాతావరణం కల్పించి మొక్కలను పెంచుతున్నామని అధికారులు అంటున్నారు. ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు పెంచుతున్నట్లు గతంలో చెప్పారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101